# గ్రామీణాభివృద్ధి - పథకాలు

ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆర్థికాభివృద్ధికి సంబంధించి గ్రామీణాభివృద్ధి ప్రధానంగా ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 63 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. చాలా ఆసియా దేశాల్లో దారిద్ర్య రేఖకు దిగువన నివసించే జనాభా కొంతమేర తగ్గినా, ఇప్పటికీ అత్యధిక గ్రామీణ ప్రజలు పేదరికంలో ఉన్నారు. ఆయా దేశాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అసమానతలు పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విధాన నిర్ణేతలు గ్రామీణాభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేశారు. ఈ క్రమంలో కొన్ని దేశాలు సంతృప్తికరమైన ఫలితాలను సాధించగా కొన్ని దేశాలు వెనుకబడ్డాయి.

## గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా కింది అంశాలపై దృష్టి సారించాలి.

1. విద్య
2. లింక్ రోడ్ల నిర్మాణం
3. పేదరిక నిర్మూలనలో భాగంగా స్వయం ఉపాధి కల్పన
4. ఆరోగ్యంపట్ల అవగాహన పెంపు
5. గ్రామీణ ప్రజలకు లభించే అవకాశాలపై వారిలో అవగాహన పెంచడం
6. కుటుంబ సంక్షేమం
7. భూ సంస్కరణలు
8. వ్యవసాయ పరపతి
9. కాల్వల ద్వారా నీటి పారుదల పెంపు
10. గ్రామీణ విద్యుదీకరణ

## గ్రామీణ పేదరికం - నిరుద్యోగం

ఆంధ్రప్రదేశ్‌లాంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పేదరికం, నిరుద్యోగం ప్రధాన సమస్యలు. వనరుల వినియోగం సక్రమంగా లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ స్థిరమైన వృద్ధి సాధించడంలో విఫలమైంది. పెరుగుతున్న ఆదాయ అసమానతలు సాంఘిక, రాజకీయ సమస్యలకు దారితీస్తున్నాయి.

### నిరుద్యోగితకు కారణాలు

1. జనాభా పెరుగుదల రేటు అధికంగా ఉండటం
2. శ్రమ సాంద్రతకు ప్రాధాన్యత తగ్గి మూలధన సాంద్రత పెరగడం
3. లోపభూయిష్టమైన విద్యా విధానం
4. జీఎస్‌డీపీ వృద్ధిరేటు తక్కువగా ఉండటం
5. వ్యవసాయ రంగంపై అధిక శ్రామిక శక్తి ఆధారపడటం

6. వ్యవసాయేతర రంగాలు పూర్తిగా అభివృద్ధి సాధించకపోవడం
7. ప్రణాళికా విధానాల్లో లోపాలు

## నిరుద్యోగిత అంచనా(NSSO)

దేశంలో నిరుద్యోగితను ఎన్ఎస్ఎస్ఓ మూడు రకాలుగా అంచనా వేస్తుంది

1. **సాధారణస్థితి నిరుద్యోగం:** సర్వే జరిపే సంవత్సరంలో కొద్దిరోజులు కూడా శ్రామికులకు పనిలేని స్థితిని సాధారణ స్థితిని నిరుద్యోగితగా పరిగణిస్తారు.
2. **వారం వారీ స్థితి నిరుద్యోగిత:** సర్వే జరిపే రోజుకు ఐదు రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా పనిదొరకని వారిని వారం వారీస్థితి నిరుద్యోగులుగా పరిగణిస్తారు.
3. **రోజువారీ స్థితి నిరుద్యోగిత:** సర్వేకు సంబంధించిన వారంలోని మొత్తం శ్రమదినాల్లో శ్రామికులు నిరుద్యోగులుగా ఉన్న శ్రమదినాల నిష్పత్తిని రోజువారీ స్థితి నిరుద్యోగితగా పరిగణిస్తారు.

## నిరుద్యోగిత రకాలు

1. ప్రచ్ఛన్న నిరుద్యోగిత
2. రుతు సంబంధ నిరుద్యోగిత
3. వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత
4. చక్రీయ నిరుద్యోగిత
5. సంఘృష్టి నిరుద్యోగిత
6. బహిర్గత నిరుద్యోగిత

## పేదరికానికి కారణాలు

1. అధిక జనాభా
2. ఆదాయం, సంపదలో వ్యత్యాసాలు ఎక్కువగా ఉండటం
3. వృత్తిపరమైన గమనశీలత లోపించడం
4. ద్రవ్యోల్బణం
5. నిరక్షరాస్యత
6. అభివృద్ధి వ్యూహాల లోపాలు
7. సాంఘిక వాతావరణం
8. ఉపాధికల్పనలో వ్యవసాయేతర రంగాలు
   వెనకబడటం

## మాదిరి ప్రశ్నలు

- సామాజిక అభివృద్ధి పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? *– 1952*
- సామాజిక అభివృద్ధి పథకం లక్ష్యం?*– గ్రామీణ ప్రజల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి*
- సామాజిక అభివృద్ధి పథకంలో ప్రాధాన్యత కలిగిన అంశాలు? *– వ్యవసాయం, పశుసంపద, విద్య, మహిళలు, పిల్లల అభివృద్ధి*
- జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం? *– 1953*
- జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం లక్ష్యం? *– స్వల్పవ్యవధిలో విస్తృత ప్రాంతంలో సామాజిక అభివృద్ధి*
- చిన్నరైతుల అభివృద్ధి ఏజెన్సీని ప్రారంభించిన సంవత్సరం? *– 1969*
- ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజెన్సీ (ఎంఎఫ్ఏఎల్‌డీఏ)ని ప్రారంభించిన సం॥? *– 1972*
- సన్నకారు, ఉపాంత రైతుల, వ్యవసాయ కూలీల ప్రాజెక్టుల లక్ష్యం? *– వ్యవసాయ అనుబంధ రంగాల్లో సన్నకారు రైతులు, ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీలకు స్వయం ఉపాధి కల్పన*
- కరువు పీడిత ప్రాంతాల పథకాన్ని ప్రకటించిన సంవత్సరం?*– 1973*
- కరువు పీడిత ప్రాంతాల పథకం లక్ష్యం? *– కరువు ప్రాంతాల్లో భూమి, నీరు, ఇతర సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం*
- ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?*– 1977–78*
- గ్రామీణ పబ్లిక్ వర్క్స్ కార్యక్రమం?*–1970–71*
- కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించింది?*– 1974–75*
- గ్రామీణ పబ్లిక్ వర్క్స్ కార్యక్రమం లక్ష్యం?*– రోడ్లు, స్కూళ్లు, ఆసుపత్రుల ఏర్పాటు ద్వారా వేతనంతో కూడిన ఉపాధి కల్పన*
- 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు? *– 1975*
- 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది? *– ఇందిరాగాంధీ*
- కనీస అవసరాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం? *– 1974*
- కనీస అవసరాల కార్యక్రమం లక్ష్యం? *– గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్ల నిర్మాణం, ఆరోగ్య సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు*
- అంత్యోదయ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం? *– 1977 అక్టోబర్ 2*
- అంత్యోదయ కార్యక్రమాన్ని మొదటగా ప్రకటించిన రాష్ట్రం? *– రాజస్థాన్*
- అంత్యోదయ కార్యక్రమం లక్ష్యం? *– పేదవారిలో అతిపేదవారిని గుర్తించి ఆర్థిక సహాయం చేయడం*
- గ్రామీణ ప్రాంతాల్లో పరిశోధన, డిజైనింగ్, సాంకేతిక పరిజ్ఞాన విభాగంలో సహాయానికి 1986లో ఏర్పాటైన సంస్థ? *– కపార్ట్*
- గ్రామీణ ప్రాంతాల్లో పేద ఎస్సీ, ఎస్టీలు, వెట్టిచాకిరీ నుంచి విముక్తి పొందిన వారు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా గృహాలు నిర్మించడానికి సంబంధించిన పథకం? *– ఇందిరా ఆవాస్ యోజన*
- ఇందిరా ఆవాస్ యోజన ప్రారంభించింది? *– 1985–86*

- పది లక్షల బావుల పథకం ప్రారంభించిన సంవత్సరం? – *1989*
- ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకం (పీఎంజీఎస్‌వై) ప్రారంభించిన సంవత్సరం? – *2000 డిసెంబర్*
- పీఎంజీఎస్‌వై లక్ష్యం? – *గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం*
- పీఎంజీఎస్‌వై పథకానికి నిధులను ఏ మార్గం ద్వారా సమకూరుస్తారు? – *డీజిల్ సెస్*
- పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం ప్రారంభించిన సంవత్సరం? – *1993*
- ప్రధానమంత్రి గ్రామోదయ యోజన ప్రారంభించిన సంవత్సరం? – *2000*
- ప్రధానమంత్రి గ్రామోదయ యోజన లక్ష్యం? – *విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, తాగునీరు, గృహ నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ ద్వారా సుస్థిర మానవాభివృద్ధిని సాధించడం.*
- భారత్ నిర్మాణ్ పథకాన్ని ప్రారంభించింది? – *2005-06*
- భారత్ నిర్మాణ్ పథక లక్ష్యం? – *గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరాలను తగ్గిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరు అంశాల్లో మౌలిక సౌకర్యాల కల్పన*
- వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి(బీఆర్‌జీపీ) పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? – *2007-08*
- బీఆర్‌జీపీ లక్ష్యం? – *అవస్థాపనా సౌకర్యాల్లోని వ్యత్యాసాలు, ప్రాంతీయ అసమానతల తగ్గింపు*
- స్వావలంబన్ కార్యక్రమాన్ని 2010-11లో ప్రకటించిన వారు? – *ప్రణబ్ ముఖర్జీ*
- స్వావలంబన్ కార్యక్రమం లక్ష్యం? – *అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే వారిలో పొదుపును ప్రోత్సహించడం*
- స్వావలంబన్ పథకం ద్వారా లబ్ధిపొందడానికి నిబంధన? – *నూతన పింఛన్ పథకంలో అకౌంట్ కలిగి ఉండటం*
- స్వావలంబన్ పథకంలో భాగంగా ప్రభుత్వం సంవత్సరానికి లబ్ధిదారుని ఖాతాలో ఎంత జమ చేస్తుంది? – *రూ.1000*
- ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజనను 2009-10 బడ్జెట్‌లో ప్రకటించింది? – *ప్రణబ్ ముఖర్జీ*
- ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ఏ గ్రామాల అభివృద్ధిని ఉద్దేశించింది? – *ఎస్సీ జనాభా అధికంగా ఉన్న వేయి గ్రామాల అభివృద్ధి*
- జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రారంభించింది? – *1980*
- గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదవారికి ఉపాధి హామీ పథకం ప్రకటించిన సంవత్సరం? – *1983*
- జాతీయ సామాజిక సహాయ పథకం? – *1995*
- గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సదుపాయాల కల్పనను ప్రకటించిన సంవత్సరం? – *2003 ఆగస్ట్ 15*
- జాతీయ సామాజిక సహాయ పథకంలో ఇమిడి ఉన్న పథకాలు? – *జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం*
- గ్రామీణ ప్రాంతాల్లో మహిళా, శిశు అభివృద్ధి పథకం ఎప్పుడు ప్రారంభమైంది? – *1982-83*
- స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జీఎస్‌వై) ప్రకటించిన సంవత్సరం? – *1999*
- గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి అన్ని స్వయం ఉపాధి పథకాలను విలీనం చేస్తూ ప్రవేశపెట్టిన ఏకైక స్వయం ఉపాధి పథకం? – *స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన*
- ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకం లక్ష్యం? – *కుటుంబ పెద్ద గానీ కుటుంబంలో ఆదాయం సమకూర్చే*

*సభ్యుడుగానీ ప్రమాదవశాత్తు మరణించినా, వికలాంగుడైనా కుటుంబానికి ప్రయోజనం కల్పించడం*

- అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? – ***2000***
- అన్నపూర్ణ పథకం లక్ష్యం? – ***జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం వర్తించని సీనియర్ సిటిజన్లకు ఆహార భద్రత కల్పించడం***
- అంత్యోదయ అన్నయోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం? – ***2000***
- జవహర్ రోజ్‌గార్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభించింది? – ***1989 ఏప్రిల్1***
- జవహర్ గ్రామ సమృద్ధి యోజనను ప్రారంభించింది? – ***1999 ఏప్రిల్‌లో***
- జవహర్ గ్రామ సమృద్ధి యోజనను ఏ పథకంలో విలీనం చేశారు? – ***సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన***
- సంపూర్ణ గ్రామీణరోజ్‌గార్ యోజన ప్రారంభించిన సంవత్సరం? – ***2001***
- జాతీయ పనికి ఆహార పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? – ***2004 నవంబర్ 14***
- జాతీయ పనికి ఆహార పథకాన్ని ప్రధానమంత్రి ఎక్కడ ప్రారంభించారు? – ***ఆంధ్రప్రదేశ్‌లోని రంగారెడ్డి జిల్లా ఆలూరు గ్రామంలో.***
- జాతీయ పనికి ఆహార పథకం లక్ష్యం? – ***ఆహారభద్రత, ఉపాధి కల్పన, వలసల నివారణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన.***
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది? – ***2006 ఫిబ్రవరి 2***
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రధానమంత్రి ఎక్కడ ప్రారంభించారు? – ***ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో బండ్లపల్లి గ్రామంలో.***
- జయప్రకాశ్ రోజ్‌గార్ గ్యారంటీ యోజన లక్ష్యం? – ***తీవ్రంగా వెనుకబడిన జిల్లాల్లో ఉపాధి కల్పన***
- ఉపాధి హామీ పథకం ప్రారంభం? – ***1993 అక్టోబర్ 2***
- ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రకటించిన సంవత్సరం? – ***1993 ఆగస్ట్ 15***
- నేషనల్ ఫండ్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసింది? – ***1984***
- నేషనల్ ఫండ్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు ఉద్దేశం? – ***గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు విత్త సహాయం అందించే దాతలకు వంద శాతం పన్ను మినహాయింపు.***
- సమీకృత వృథా భూముల అభివృద్ధి కార్యక్రమం?– ***1989–90***
- పేద మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలు అందించడానికి ఉద్దేశించింది? – ***రాష్ట్రీయ మహిళాకోష్***
- రాష్ట్రీయ మహిళాకోష్‌ను ప్రారంభించిన సంవత్సరం? – ***1993***
- స్త్రీలలో స్వతంత్ర ఆలోచన, జీవన విధానం పెంపునకు ఉద్దేశించిన పథకం? – ***స్వధార్***
- స్వధార్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం? – ***1995***
- పారిశుద్ధ్య సౌకర్యాలకు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం? – ***టోటల్ శానిటేషన్ క్యాంపెయిన్***
- టోటల్ శానిటేషన్ క్యాంపెయిన్ ప్రారంభించింది? – ***1999***

- జాతీయ గ్రామీణ తాగునీటి కార్యక్రమం? – *2009*
- గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించింది? – ***నిర్మల్ గ్రామ పురస్కార్***
- నిర్మల్ గ్రామ పురస్కార్‌ను ప్రారంభించిన సంవత్సరం? – ***2003 అక్టోబర్***
- ఆర్థికంగా బలహీనవర్గాల వారికి ఒక మిలియన్ గృహ నిర్మాణానికి ఉద్దేశించింది? – ***అఫోర్డబుల్ హౌజింగ్ ఇన్ పార్టనర్‌షిప్.***
- అఫోర్డబుల్ హౌజింగ్ ఇన్ పార్టనర్‌షిప్ ప్రకటించిన సంవత్సరం? – ***2009***
- పేదరిక రేఖ దిగువన నివసించే కుటుంబాల్లో ఆడపిల్ల జన్మిస్తే నగదు బదిలీకి సంబంధించి, బాల్య వివాహాలను నిరోధించడం, బాలికల విద్యను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పథకం? – ***ధనలక్ష్మి***
- ధనలక్ష్మి పథకాన్ని ప్రకటించిన సంవత్సరం? – ***2008***
- పిల్లల సంరక్షణ, సమగ్రాభివృద్ధితోపాటు పౌష్టికాహార లోపం, విద్య, ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పనకు ఉద్దేశించింది? – ***రాజీవ్‌గాంధీ నేషనల్ క్రెషె స్కీమ్ ఫర్ ద చిల్డ్రన్ ఆఫ్ వర్కింగ్.***
- రాజీవ్‌గాంధీ నేషనల్ క్రెషె స్కీమ్ ఫర్ ద చిల్డ్రన్ ఆఫ్ వర్కింగ్‌ను ప్రారంభించిన సంవత్సరం? – ***2006***
- పిల్లల సమగ్ర అభివృద్ధికి సురక్షిత, భద్రత గల వాతావరణం అందించడానికి ఉద్దేశించింది? – ***సమీకృత పిల్లల రక్షణ పథకం***
- సమీకృత పిల్లల రక్షణ పథకం ప్రారంభమైన సంవత్సరం? – ***2009–10***
- పౌర అశాంతి కలిగిన ప్రాంతాల్లో పిల్లలకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించింది? – ***దీనబంధు పథకం***
- దీనబంధు పథకం ప్రారంభించిన సంవత్సరం? – ***2011 ఫిబ్రవరి***
- దీనబంధు పథకానికి గ్రాంటు ఎక్కడ నుంచి లభిస్తుంది? – ***ప్రధానమంత్రి జాతీయ రిలీఫ్ ఫండ్ నుంచి***
- 2001లో ప్రకటించిన స్వయం సిద్ధ పథకం ముఖ్యోద్దేశం? – ***స్వయం సహాయక బృందాలుగా ఏర్పడటం ద్వారా బలమైన సంస్థాగత ఆధారాన్ని అందించడం.***
- 11 నుంచి 18 సం॥ వయసు కలిగిన బాలికల్లో పౌష్టి కాహార స్థాయిని, ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేందుకు, గృహ, జీవిత, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరిచి సాధికారత సాధించడానికి ఉద్దేశించింది? – ***సబల, రాజీవ్‌గాంధీ స్కీమ్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ అడోల్సెంట్ గర్ల్స్***
- రాజీవ్‌గాంధీ స్కీమ్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ అడోల్సెంట్ గర్ల్స్ ప్రారంభమైన సంవత్సరం?– ***2010 నవంబర్ 19***
- మొదటి మూడు ప్రణాళికల్లో ఏ సిద్ధాంతాన్ని విధాన నిర్ణేతలు విశ్వసించారు? – ***ట్రికిల్ డౌన్***
- మొదటి ప్రణాళిక 1951–56లో ప్రారంభమైన కార్యక్రమం – ***సామాజిక అభివృద్ధి కార్యక్రమం***
- నాలుగో ప్రణాళికలో (1969–74) ప్రారంభమయిన పేదరిక, నిరుద్యోగ నిర్మూలనా కార్యక్రమాలు – ***ఎస్ఎఫ్‌డీఎ, ఎంఎఫ్ఏఎల్‌డీఏ, ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ ఆఫ్ మహారాష్ట్ర, ప్రజా పనుల కార్యక్రమం, కరువు పీడిత ప్రాంతాల కార్యక్రమం, సీఎస్ఆర్ఈ.***
- ఐదో ప్రణాళికలో ప్రారంభమైన (1974–79) కార్యక్రమాలు? – ***పనికి ఆహారపథకం, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, అంత్యోదయ, ఎడారి ప్రాంత అభివృద్ధి కార్యక్రమం, కనీస అవసరాల కార్యక్రమం.***

- ఆరో ప్రణాళిక (1980–85)లో ప్రారంభమైన కార్యక్రమాలు? – ***ఐఆర్‌డీపీ, ఆర్‌ఎల్‌ఈజీపీ, ఎన్‌ఆర్‌ఈపీ, డీడబ్ల్యూఏసీఆర్‌ఏ.***
- ఏడో ప్రణాళికలో (1985–90) ప్రారంభమైన కార్యక్రమాలు? – ***జవహర్ రోజ్‌గార్ యోజన, నెహ్రూ రోజ్‌గార్ యోజన, ఇందిరా ఆవాస్ యోజన.***
- ఎనిమిదో ప్రణాళిక (1992–97)లో ప్రారంభమైన కార్యక్రమాలు? – ***పీఎంఆర్‌వై, ఈఏఎస్, ఎంపీ ల్యాడ్స్, ప్రధానమంత్రి సమీకృత పట్టణ పేదరిక నిర్మూలనా కార్యక్రమం.***
- తొమ్మిదో ప్రణాళిక (1997–2002)లో ప్రారంభమైన కార్యక్రమాలు? – ***స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన, స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజన, వాంబే, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, ప్రధానమంత్రి గ్రామోదయ యోజన, అంత్యోదయ అన్న యోజన, సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన.***
- పదో ప్రణాళిక (2002–07)లో ప్రారంభమైన కార్యక్రమాలు? –***భారత్ నిర్మాణ్, పుర, జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎన్‌ఎఫ్‌ఎఫ్‌డబ్ల్యూపీ.***
- పదకొండో ప్రణాళిక (2007–2012)లో ప్రారంభమయిన కార్యక్రమాలు?– ***ఉజ్వల, స్వావలంబన్, వెనుకబడిన ప్రాంతాల గ్రాంటునిధి, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన***
- వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన ముఖ్యోద్దేశం? – ***పట్టణ ప్రాంతాల్లోని మురికి వాడల్లో నివసించే వారికి గృహ నిర్మాణం***
- గర్భిణులు, శిశువుల ఆరోగ్య పోషక స్థాయిని మెరుగు పర్చడానికి ఉద్దేశించింది? – ***ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన***
- ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజనను ప్రారంభించిన సంవత్సరం? – ***2010***
- పట్టణ ప్రాంతాల మురికి వాడల్లో నివసించే ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపర్చడానికి ఉద్దేశించిన పథకం? – ***అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ ద పూర్***
- అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ ద పూర్ ప్రారంభమైంది? – ***1990–91***
- ఏ కమిటీ సిఫార్సులపై నాబార్డ్ ఏర్పాటైంది?– ***శివరామన్ కమిటీ***
- ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైన సంవత్సరం?– ***1984***
- జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో విలీనమైన కార్యక్రమం? – ***పనికి ఆహార పథకం***
- రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేసింది? – ***నాబార్డ్***
- కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని అమలుపరిచేది?– ***వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు***

## వ్యవసాయరంగం

- కృషి శ్రామిక సురక్ష యోజన పథకం కింద వ్యవసాయ పనిని గుర్తించడంలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరించేది? – ***గ్రామ పంచాయతీ***
- 'కోకోనట్ ప్లాంట్ ఇన్స్యూరెన్స్' పథకాన్ని ప్రవేశపెట్టింది? – ***2009–10***
- ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్? – ***నాగార్జున గ్రామీణ బ్యాంక్***

- నాగార్జున గ్రామీణ బ్యాంక్ మొదటగా ఏ జిల్లాలో ఏర్పాటైంది? – ***ఖమ్మం జిల్లా***
- 15 నెలల్లోపు తిరిగి చెల్లించే వ్యవసాయ రుణాలు?– ***స్వల్పకాలిక రుణాలు***
- 15 మాసాల నుంచి 5 సం॥లలోపు తిరిగి చెల్లించే రుణాలు? – ***మధ్యకాలిక రుణాలు***
- 5 నుంచి 20 సంవత్సరాల కాలపరిమితి గల వ్యవసాయ రుణాలు? – ***దీర్ఘకాలిక రుణాలు***
- దీర్ఘకాలిక రుణాలిచ్చే సహకార బ్యాంకులను ఏమని పిలిచేవారు? – ***భూమి తనఖా బ్యాంక్***
- భూమి అభివృద్ధి బ్యాంకుకు ఇంతకుముందున్న పేరు? – ***భూమి తనఖా బ్యాంక్***
- ఆర్‌బీఐకి అనుబంధంగా వ్యవసాయ పరపతి శాఖ ఎప్పుడు ఏర్పాటైంది? – ***1956లో***
- 'నేషనల్ ఆయిల్ సీడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ప్రారంభమైన సంవత్సరం? – ***1985-86***
- 1986లో ప్రారంభమైన టెక్నాలజీ మిషన్ ఆన్ ఆయిల్ సీడ్‌ను ఎవరి ఆధ్వర్యంలో ప్రారంభించారు? – ***శ్యామ్‌పిట్రోడా***
- గోల్డెన్ రెవల్యూషన్ దేనికి సంబంధించింది?– ***పండ్లు, యాపిల్***
- ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణం?– ***275.04 లక్షల హెక్టార్లు***
- రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో నికర సాగు విస్తీర్ణం?– ***40.58 శాతం***
- రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అటవీ సాగు విస్తీర్ణం?– ***22.65 శాతం***
- రాష్ట్రంలో 2012-13లో ఈశాన్య రుతుపవనాల ద్వారా వర్షపాతం? – ***269 మి.మీ.***
- రాష్ట్రంలో 2012-13లో నైరుతి రుతుపవనాల ద్వారా వర్షపాతం? – ***632 మి.మీ.***
- రాష్ట్రంలో మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో ఎర్ర నేలలు?– ***182 లక్షల హెక్టార్లు (66 శాతం)***
- రాష్ట్రంలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో నల్ల రేగడి నేలలు?– ***68 లక్షల హెక్టార్లు (25 శాతం)***
- మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో డెల్టా ఆలీవ్ సాయిల్?– ***14 లక్షల హెక్టార్లు (5 శాతం)***
- మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో కోస్టాల్యాండ్ లెటిరియట్ సాయిల్?– ***8 లక్షల హెక్టార్లు (3 శాతం)***
- మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో సలీన్ అండ్ అల్కలైన్ సాయిల్?– ***3 లక్షల హెక్టార్లు (1 శాతం)***
- 2011-12లో రాష్ట్రంలో ఆహార ధాన్యాల సాగు కింద భూ విస్తీర్ణం?– ***72.89 లక్షల హెక్టార్లు***
- 2012-13లో రాష్ట్రంలో ఆహార ధాన్యాల కింద భూ విస్తీర్ణం ఎంతగా ఉండగలదని అంచనా?– ***66.32 లక్షల హెక్టార్లు***
- 2010-11లో రాష్ట్రంలో కమతాల సగటు పరిమాణం?– ***1.08 హెక్టార్లు***
- 2010-11లో రాష్ట్రంలో మొత్తం కమతాల సంఖ్య?– ***1.32 కోట్లు***
- వ్యవసాయ శాఖ రైతుబాట కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించింది?– ***2011 ఆగస్ట్ 15***
- ఫార్మర్స్ కాల్ సెంటర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ను దేనిలో విలీనం చేశారు?– ***కిసాన్ కాల్ సెంటర్***
- కిసాన్ కాల్ సెంటర్ టోల్‌ఫ్రీ నంబర్?– ***1551***
- 2012 ఖరీఫ్‌లో రాష్ట్రంలో మొత్తం ఎరువుల వినియోగం?– ***30.04 లక్షల మెట్రిక్ టన్నులు***
- 2011-12లో రాష్ట్రంలో మొత్తం క్రిమిసంహారక మందుల వినియోగం?– ***2619 మెట్రిక్ టన్నులు***
- వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని రాష్ట్రంలో మొదటగా ఏ జిల్లాలో ప్రవేశపెట్టారు?– ***గుంటూరు***

www.sakshieducation.com

- కృషి శ్రామిక సురక్ష యోజనను ప్రవేశపెట్టింది? – ***2001 జూలై***
- 2009 ఖరీఫ్‌లో వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ఏ పంటకు మొదటగా ప్రవేశపెట్టారు? – ***రెడ్ చిల్లీ***
- ఆధునికీకరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని రాష్ట్రంలో ఎప్పుడు ప్రవేశపెట్టారు? – ***రబీలో 2010–11లో***
- ఆధునికీకరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని పైలెట్ బేసెస్‌లో మొదట ఏ జిల్లాల్లో ప్రవేశపెట్టారు? – ***ప్రకాశం, నెల్లూరు, వరంగల్***
- ద ఏపీ ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్స్ యాక్ట్‌ను ఎప్పుడు తెచ్చారు? – ***23–12–2011***
- ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్స్ యాక్ట్‌ను మొదటగా తీసుకువచ్చిన రాష్ట్రం? – ***ఆంధ్రప్రదేశ్***
- ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్స్ యాక్ట్ ఉద్దేశం? – ***ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్ రుణాలు, ఇతర ప్రయోజనాలు పొందడానికి అర్హత కార్డుల మంజూరు.***
- పంట రుణాలకు సంబంధించి పవలా వడ్డీ పథకం ఎప్పుడు ప్రారంభమైంది? – ***2008లో***
- ఆదర్శ రైతు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెట్టింది? – ***2007–08***
- కేంద్ర ప్రభుత్వం 'సపోర్ట్ టు స్టేట్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్ ఫర్ ఎక్స్‌టెన్షన్ రిఫాంస్' పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టింది? – ***2005 జూన్ 1***
- 'సపోర్ట్ టు స్టేట్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్ ఫర్ ఎక్స్‌టెన్షన్ రిఫాంస్' ప్రస్తుతం ఎన్ని జిల్లాల్లో అమల్లో ఉంది? – ***591***
- జాతీయ రైతు కమిషన్ అధ్యక్షుడు? –***ఎంఎస్ స్వామినాథన్***
- జాతీయ రైతు విధానాన్ని ప్రకటించింది? – ***2007లో***
- రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద కేంద్ర, రాష్ట్రాలకు నూరు శాతం గ్రాంటు ఇవ్వడంలో ఉద్దేశం? – ***సమగ్ర వ్యవసాయాభివృద్ధి***
- జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద వరి కోసం 14 రాష్ట్రాల్లో ఎన్ని జిల్లాలను గుర్తించారు? – ***136***
- జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద గోధుమ పంట కోసం 9 రాష్ట్రాల్లో ఎన్ని జిల్లాలు గుర్తించారు? – ***141***
- జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద పప్పుధాన్యాల కోసం 14 రాష్ట్రాల్లో ఎన్ని జిల్లాలను గుర్తించారు? – ***171 జిల్లాలు***
- రాష్ట్రంలో ఆంధ్రా పేపర్ మిల్ ఎక్కడ ఉంది? – ***రాజమండ్రి***
- కోరమాండల్ ఎరువుల కర్మాగారం రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటైంది? – ***విశాఖపట్నం***
- భారత ప్రభుత్వం చిన్న రైతుల అగ్రి–బిజినెస్ కన్సార్టియాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసింది? – ***1994 జనవరి 10***
- కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీంను ప్రవేశపెట్టిన సంవత్సరం? – ***1998–99***
- సమగ్ర పంటల బీమా పథకం స్థానంలో ప్రవేశపెట్టిన నూతన బీమా పథకం? –***రాష్ట్రీయ కృషి బీమా యోజన***
- రాష్ట్రీయ కృషి బీమా యోజన ప్రారంభమైన సంవత్సరం? – ***1999 జూన్ 22***
- కౌలుదారీ సంస్కరణల్లో ముందున్న రాష్ట్రాలు? – ***పశ్చిమ బెంగాల్, కేరళ***
- రాష్ట్రీయ కృషి బీమా యోజన పథకం కింద ఉపాంత, చిన్న రైతులు చెల్లించాల్సిన ప్రీమియంలో ఎంత శాతం సబ్సిడీ ఉంటుంది? – ***10 శాతం***

- ఫార్మ్ ఇన్‌కం ఇన్స్యూరెన్స్ పథకం? – ***రబీ 2004-05***
- ఫార్మ్ ఇన్‌కం ఇన్స్యూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన వారు? – ***వ్యవసాయ మంత్రిత్వశాఖ, ఇండియన్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ***
- ఫార్మ్ ఇన్‌కం ఇన్స్యూరెన్స్ పథకం కింద ప్రీమియంలో ఉపాంత, చిన్న రైతులకు ఎంతమేర సబ్సిడీ ఉంటుంది?– ***75 శాతం***
- ఫార్మ్ ఇన్‌కం ఇన్సూరెన్స్ పథకం ఏ పంటలకు వర్తిస్తుంది? – ***వరి, గోధుమ***
- లైవ్ స్టాక్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం?– ***1993-94***
- లైవ్‌స్టాక్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా అమలు పరుస్తోంది?– ***జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్***
- వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని అమలు పరిచేది?– ***అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా***
- కృషి శ్రామిక సురక్ష యోజన లక్ష్యం?– ***వ్యవసాయ రంగంలో పనిచేసేవారికి బీమాతో పాటు పింఛన్ సదుపాయం***
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఏర్పాటైన సంవత్సరం?– ***1977***
- సామాజిక అడవుల కార్యక్రమాన్ని ప్రారంభించింది?– ***1976లో***
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటుచేసిన కాలం?– ***1975***
- ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌ను ఎప్పుడు ప్రకటించారు?– ***2005లో***
- నిర్బంధ కుటుంబ నియంత్రణను ప్రకటించింది?– ***1975లో***
- సమీకృత షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి ఏజెన్సీ?– ***1975***
- మొదటి జాతీయ జనాభా విధానాన్ని ప్రకటించింది?– ***1975లో***
- అసైన్డ్ భూముల చట్టం ఆమోదం పొందిన సంవత్సరం?– ***1977***
- చిన్నతరహా పరిశ్రమలకు రుణాలందించే సంస్థలకు శిఖరాగ్ర సంస్థ?– ***చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్***
- ఆంధ్రప్రదేశ్ అమలుపర్చిన మొదటి ప్రణాళిక?– ***రెండోది***
- విజన్ -2020 రూపొందిన సంవత్సరం?– ***1999 జనవరి***
- ప్రియదర్శిని – జూరాల ప్రాజెక్ట్ ఏ జిల్లాలో ఉంది?– ***మహబూబ్‌నగర్***
- హౌజింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?– ***1977***
- చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఏర్పాటైన సంవత్సరం?– ***1990***
- రాజీవ్‌గాంధీ జాతీయ తాగునీటి కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం?– ***1991***
- ఆంధ్రప్రదేశ్‌లో సబ్సిడీపై కిలో రూ. 2 బియ్యం పథకం ప్రారంభమైన సంవత్సరం?– ***1983***
- సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాన్ని దేనిలో విలీనం చేశారు?– ***స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన***
- రెయిన్‌బో రెవల్యూషన్ నినాదాన్ని దేనిలో భాగంగా తీసుకున్నారు?– ***నూతన వ్యవసాయ విధానం***
- సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం (ఐఆర్‌డీపీ) ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో ప్రారంభమైంది?– ***పశ్చిమ గోదావరి***
- విద్యార్థులను ప్రోత్సహించి స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ఉద్దేశించింది?– ***తెలుగు విజ్ఞాన పారితోషికం***
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకాన్ని ఎప్పటి నుంచి అమలుపరుస్తోంది?– ***2004***

- ఆంధ్రప్రదేశ్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎప్పటి నుంచి ప్రారంభించారు?– *2007 ఏప్రిల్*
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్త కార్పొరేషన్ ఏ ప్రణాళికలో ఏర్పాటైంది?– ***రెండో***
- ఆంధ్రప్రదేశ్‌లో అటవీశాఖ కాఫీ (అరబిక్) చెట్ల పెంపకం ఏ ప్రాంతంలో చేపట్టింది?– ***విశాఖపట్నం, తూర్పు గోదావరి***
- సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పథకం?– ***పొలంబడి***
- కౌలుదారీ విధానాన్ని పరిశీలించడానికి 1937లో ఏర్పాటైన కమిటీ అధ్యక్షుడు?– ***బరూచా***
- ఆంధ్రప్రదేశ్‌లో డిండి రిజర్వాయర్ ఏ జిల్లాలో ఉంది?– ***నల్గొండ***
- రూసాగడ్డి ఏ జిల్లాలో అధికంగా లభిస్తుంది?– ***నిజామాబాద్***
- ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?– *1973*
- రాష్ట్రంలో మొదటి అపెరల్ పార్క్ ఎక్కడ ఏర్పాటైంది?– ***విశాఖపట్నం***
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్రంలో ఎక్కడ ఉంది?– ***హైదరాబాద్***
- భద్రాచలం పేపర్ మిల్ రాష్ట్రంలో ఎక్కడ ఉంది?– ***సారపాక***
- గోదావరి ఫెర్టిలైజర్స్ ఉన్న ప్రదేశం?– ***కాకినాడ***
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేనాటికి రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక సంస్థలు?– ***ఆల్విన్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, నిజాం షుగర్స్.***
- రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటులో నోడల్ ఏజెన్సీగా వ్యవహరించేది?– ***ఏపీఐఐసీ***
- సిర్పూర్ పేపర్ మిల్ ఎక్కడ ఏర్పాటైంది?– ***కాగజ్‌నగర్***
- రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సింగల్ విండో క్లియరెన్స్ యాక్ట్‌ను ఏ సంవత్సరంలో తెచ్చారు?– *2002*
- జిల్లా పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేసింది?– *1978లో*
- రాష్ట్రంలో మొదటి గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం ఎక్కడ ఉంది?– ***విజ్జేశ్వరం***
- విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన ముడిసరుకు ఎక్కడ నుంచి లభిస్తుంది?– ***బైలదిల్లా***
- మెగా ప్రాజెక్టులు అంటే?– ***రూ. 250 కోట్ల పెట్టుబడిపైన కలిగినవి***
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?– *2006*
- ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమాన్ని అమలుపరిచింది?– ***ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్***
- ఆంధ్రప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్ విధానం లక్ష్యం?– ***ఆగ్రో ఇండస్ట్రీస్ అభివృద్ధి***
- ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఎన్ని ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?– *115*
- రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు?– *44*
- రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల్లో అధిక టర్నోవర్ కలిగిన సంస్థలు?– ***స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీసీపీడీసీఎల్, సింగరేణి కాలరీస్, ఏపీజెన్‌కో, ఏపీఎస్‌పీడీసీఎల్.***
- మొత్తం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో అధిక టర్నోవర్ కలిగిన సంస్థల వాటా?– ***65.71 శాతం***
- 2009–10లో అధిక లాభాలను ఆర్జించిన ప్రభుత్వ రంగ సంస్థ?– ***ఏపీ జెన్‌కో***
- బైరైటీస్, లైమ్‌స్టోన్ నిల్వల్లో రాష్ట్ర స్థానం?– ***మొదటి స్థానం***

- బాక్సైట్ నిల్వలు అధికంగా గల జిల్లాలు? – ***తూర్పు గోదావరి, విశాఖపట్నం***
- యూరేనియం నిల్వలు అధికంగా ఏ జిల్లాల్లో ఉన్నాయి? – ***కడప, నల్గొండ***
- దక్షిణ భారతదేశంలో అధిక బొగ్గు నిల్వలు ఉన్న రాష్ట్రం? – ***ఆంధ్రప్రదేశ్***
- కొన్ని వస్తువులను చిన్న తరహా పరిశ్రమలకు రిజర్వ్ చేసేందుకు, గ్రామీణ పరిశ్రమలను పెంపొందించే రీతిలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఏ పారిశ్రా మిక తీర్మానం ద్వారా నిర్ణయించారు? – ***1956***
- సహకార చట్టంలో భారీ మార్పులు ప్రతిపాదించిన రాష్ట్ర పారిశ్రామిక తీర్మానం? – ***2005***
- రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల ఆవశ్యకత? – ***అధిక ఉపాధి కల్పన, స్థానిక వనరుల సద్వినియోగం, ప్రాంతీయ అసమానతల నివారణ.***
- పారిశ్రామిక శ్రామికులు ఎక్కువగా ఉన్న ప్రాంతం? – ***తెలంగాణ***
- శాశ్వత రిజిస్ట్రేషన్ పొందిన పరిశ్రమలు రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఎక్కువ? – ***తెలంగాణ***
- రాష్ట్రంలో సంఖ్యాపరంగా ఫ్యాక్టరీలు ఏ జిల్లాలో ఎక్కువ? – ***రంగారెడ్డి***
- భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ (ఐఎఫ్‌సీఐ) ను ఏర్పాటుచేసిన కాలం? – ***1948***
- ఐఎఫ్‌సీఐను ఏ విధంగా ఏర్పాటు చేశారు? – ***పార్లమెంట్‌లో ప్రత్యేక శాసనం ద్వారా***
- ప్రైవేట్ రంగంలో పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఏర్పాటైన సంస్థ? – ***ఐసీఐసీఐ***
- ఐసీఐసీఐని ఏర్పాటుచేసిన కాలం? – ***1955 జనవరి 5***
- పారిశ్రామిక విత్తానికి సంబంధించిన శిఖరాగ్ర సంస్థ? – ***ఐడీబీఐ***
- ఐడీబీఐని ఏర్పాటుచేసిన కాలం? – ***1964***
- ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఐబీఐ)ని ఏర్పాటుచేసిన కాలం? – ***1997***
- ఎగుమతి–దిగుమతి బ్యాంక్ ఎప్పుడు ఏర్పడింది? – ***1982***
- జీవితబీమా సంస్థ ఏ విధంగా ఏర్పాటైంది? – ***ఎల్ఐసీ చట్టం 1956***
- ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఎప్పుడు ఏర్పడింది? – ***1961 మార్చి 1***
- ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఏర్పాటైన కాలం? – ***1969***
- తోళ్ల పరిశ్రమ అభివృద్ధి సంస్థ? – ***1972 అక్టోబర్***
- ఆంధ్రప్రదేశ్ సాంకేతిక పారిశ్రామిక సలహా సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు? – ***1976లో***
- ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పడింది? – ***1961***
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ ఏర్పాటు? – ***1970 జూన్‌లో***
- వృద్ధి కేంద్రాల ఏర్పాటు ఉద్దేశం? – ***వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధి***
- రాష్ట్రంలో వృద్ధి కేంద్రాలుగా గుర్తింపు పొందిన ప్రాంతాలు? – ***బొబ్బిలి, ఒంగోలు, హిందూపూర్, జడ్చర్ల***
- పారిశ్రామికవేత్తలు త్వరగా ఆమోదాలు పొందడానికి ఎపేస్ అనే సింగిల్ విండో ఏజెన్సీని ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేసింది? – ***1983 జూన్‌లో***
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న జిల్లా? – ***రంగారెడ్డి***
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో తక్కువ జనాభా గల జిల్లా? – ***విజయనగరం***

- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో జనాభావృద్ధి రేటు ఎక్కువ గల జిల్లా? – *రంగారెడ్డి*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో జనాభా వృద్ధిరేటు తక్కువ గల జిల్లా? – *పశ్చిమ గోదావరి*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో అధిక జనసాంద్రత గల జిల్లా? – *హైదరాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో తక్కువ జనసాంద్రత గల జిల్లా? – *ఆదిలాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రం మొత్తం జనాభాలో పట్టణ జనాభా? – *33.49 శాతం*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో అధిక గ్రామీణ జనాభా గల జిల్లా? – *మహబూబ్‌నగర్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ–పురుష నిష్పత్తి అధికంగా నమోదైన జిల్లా? – *నిజామాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ–పురుష నిష్పత్తి తక్కువగా నమోదైన జిల్లా? – *హైదరాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జన సాంద్రత ఎక్కువ? – *కోస్తా*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జనాభా పెరుగుదల రేటు ఎక్కువ? – *తెలంగాణ*
- రాష్ట్రంలో శాతం పరంగా షెడ్యూల్డ్ కులాల జనాభా ఏ జిల్లాలో ఎక్కువ? – *నెల్లూరు*
- రాష్ట్రంలో శాతం పరంగా షెడ్యూల్డ్ కులాల జనాభా ఏ జిల్లాలో తక్కువ? – *విశాఖపట్నం*
- రాష్ట్రంలో అత్యధిక షెడ్యూల్డ్ కులాల జనాభా కలిగిన జిల్లా? – *తూర్పు గోదావరి*
- రాష్ట్రంలో తక్కువ షెడ్యూల్డ్ కులాల జనాభా కలిగిన జిల్లా? – *శ్రీకాకుళం*
- రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల జనాభా శాతం అధికంగా గల జిల్లా? – *ఖమ్మం*
- రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల జనాభా శాతం తక్కువగా గల జిల్లా? – *హైదరాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో అధిక అక్షరాస్యత గల జిల్లా? – *హైదరాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో తక్కువ అక్షరాస్యత గల జిల్లా? – *మహబూబ్‌నగర్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ అక్షరాస్యత అధికంగా ఉన్న జిల్లా? – *హైదరాబాద్*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ అక్షరాస్యత తక్కువగా గల జిల్లా? – *మహబూబ్‌నగర్*
- 2011 లెక్కల ప్రకారం మొత్తం 28 రాష్ట్రాల్లో వయోజన అక్షరాస్యతలో మన రాష్ట్రం స్థానం? – *24*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి చూసినపుడు అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ స్థానం? – *31*
- 2001–11 మధ్య రాష్ట్రంలో పెరిగిన జనాభా? – *84 లక్షలు*
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్ర జనసాంద్రత? – *308 చ॥కి.మీకు*
- 2011 లెక్కల ప్రకారం అక్షరాస్యత వృద్ధిరేటు తక్కువగా నమోదైన జిల్లా? – *పశ్చిమ గోదావరి*
- పేదరిక అంచనా కోసం అనుసరించే ప్రాతిపదిక? – *కనీస పోషకాహార స్థాయి*
- పేదరిక అంచనాకు ఆధారంగా గ్రామ ప్రాంతాలకు సంబంధించిన కనీస పోషక విలువ? – *2400 కేలరీలు*
- నిరాపేక్ష పేదరికాన్ని కొలిచే పద్ధతులు? – *తలల లెక్కింపు నిష్పత్తి, సేన్ పేదరికం సూచీ*
- పేదరిక అంచనాలకు ఆధారం? – *ఎన్ఎస్ఎస్ఓ సేకరించే వినియోగ వ్యయ దత్తాంశం*
- ఇందిరా క్రాంతి పథం అమలు జరిపే సొసైటీ? – *సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ*
- సామాజిక సహాయ కార్యక్రమాల కింద చెల్లించే నెలవారీ పెన్షన్ మొత్తం? – *రూ. 200*

- 2004-05లో ప్రణాళికా సంఘ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పేదరికం?- *11.20 శాతం*
- 2004-05లో ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం రాష్ట్రంలో పట్టణ పేదరికం?- *28 శాతం*
- 2004-05లో ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం రాష్ట్రంలో పేదరిక రేఖ దిగువన ఉన్న జనాభా?- *15.80 శాతం*
- టెండూల్కర్ కమిటీ నివేదిక ప్రకారం గ్రామీణ పేదరికం?- *22.80 శాతం*
- 2009-10లో టెండూల్కర్ కమిటీ నివేదిక ప్రకారం పట్టణ పేదరికం?- *17.70 శాతం*
- 2009-10లో టెండూల్కర్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో పేదరిక రేఖ దిగువన ఉన్న జనాభా?- *21.10 శాతం*
- పట్టణ పేదరికం నిర్ణయించడానికి పరిగణించే కనీస పోషక విలువ?- *2100 కేలొరీలు*
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు కృషి చేసే కార్పొరేట్ భాగస్వామ్య సంస్థ?- *లైవ్‌లీహుడ్ అడ్వాన్స్‌మెంట్ బిజినెస్ స్కూల్.*
- ఉత్పాదక వయోవర్గం?- *15-60 సంవత్సరాల మధ్య వయస్సు గల జనాభా*
- ఉద్యోగిత, నిరుద్యోగితపై సర్వే జరిపే సంస్థ?- *ఎన్‌ఎస్‌ఎస్‌వో*
- రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వ్యవసాయ కూలీలు గల జిల్లా?- *పశ్చిమ గోదావరి*
- ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏ రంగంలో ఉంటుంది?- *వ్యవసాయ రంగం*
- రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ ఏర్పాటు చేసిన కాలం?- *2007*
- శ్రామికశక్తి నిర్వచనం?- *15 నుంచి 60 సంవత్సరాల వయోవర్గంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నవారు + పనిలో ఉన్నవారు.*
- పనిచేస్తున్న శ్రామికశక్తి పాల్గొనే రేటు?- *ప్రతి వెయ్యిమంది వ్యక్తులకు ఎంతమంది పనిచేస్తున్నారో తెలిపే రేటు.*
- 2009-10లో గ్రామీణ ప్రాంత పురుషుల్లో పనిచేస్తున్న శ్రామికశక్తి పాల్గొనే రేటు (డబ్ల్యూపీఆర్)?- *ప్రతి వెయ్యి జనాభాకు 536*
- 2009-10లో గ్రామీణ ప్రాంత స్త్రీలలో పనిచేస్తున్న శ్రామిక శక్తి (డబ్ల్యూపీఆర్) పాల్గొనే రేటు?- *ప్రతి వెయ్యి జనాభాకు 347.*
- 2009-10లో రాష్ట్రంలో పనిచేస్తున్న శ్రామిక శక్తి పాల్గొనే (డబ్ల్యూపీఆర్) రేటు?- *ప్రతి వెయ్యి జనాభాకు 441*
- సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం ప్రారంభించింది?- *1978-79*
- సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాన్ని(ఐఆర్‌డీపీ) దేశమంతా విస్తరించింది?- *1980లో*
- నిరుద్యోగ భావనల్లో ఉత్తమ కొలమానం?- *రోజువారీ స్థితి నిరుద్యోగిత*
- రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ ముఖ్య లక్ష్యం?- *రాష్ట్రంలో 10 లక్షల మంది విద్యావంతులైన, నిరుద్యోగులుగా ఉన్న యువకులకు శిక్షణతోపాటు ఉపాధి కల్పించడం*

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు - వాటి లక్ష్యాలు

| సం. | పథకం పేరు | ప్రారంభించిన సం॥ | వాటి లక్ష్యాలు |
|---|---|---|---|
| 1. | కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (CDP) | 1952 | ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి |
| 2. | నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ (NES) | 1953 | – |
| 3. | పర్వత ప్రాంత అభివృద్ధి కార్యక్రమం (HADP) | 1960 | పర్వత ప్రాంతాల్లో కాంటూర్లు నిర్మించడం, ప్రజలకు ప్రత్యేక వసతులు కల్పించడం |
| 4. | ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ (IADP) | 1960 – 61 | రైతులకు వ్యవసాయ పనిముట్లు, పరపతి, విత్తనాలను సమకూర్చడం మొ॥ |
| 5. | గిరిజన ప్రాంత అభివృద్ధి కార్యక్రమం (TADP) | 1962 | మారుమూల ప్రాంత గిరిజనుల అభివృద్ధికి |
| 6. | ఇంటెన్సివ్ అగ్రికల్చర్ ఏరియా ప్రోగ్రామ్ (IAAP) | 1964 – 67 | ప్రత్యేక పంటల అభివృద్ధి. |
| 7. | అధిక దిగుబడి విత్తనాల అభివృద్ధి (High yielding variety(Green revolution) Programme) | 1964 – 65 | అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల అభివృద్ధి |
| 8. | బహుళ పంటల కార్యక్రమం | 1966 – 67 | – |
| 9. | గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఏర్పాటు | 1969 | గ్రామాల విద్యుదీకరణం |
| 10. | విభిన్న వడ్డీరేట్ల కార్యక్రమం (Differential Rate of Interest scheme) | 1972 | పేద ప్రజలకు రుణాలు అందించడం |
| 11. | సత్వర గ్రామీణ తాగునీటి పథకం (Accelerated Rural Water Supply Programme) | 1972 – 73 | గ్రామాల్లో మంచినీటిని అందించడానికి |
| 12. | కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (DIPAP) | 1973 | ఎడారి, కరవు ప్రాంతాల్లో భూములను సారవంతం చేయడం |
| 13. | కనీస అవసరాల కార్యక్రమం Minimum Needs Programme (MNP) | 1974 – 78 | – |
| 14. | గ్రామీణ ఉపాధి కోసం నగదు కార్యక్రమం (Cash Scheme for rural Employment) | ఐదో ప్రణాళిక | – |
| 15. | ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికుల సహాయ కార్యక్రమం (Marginal Farmers Agricu ltural Labour) | ఐదో ప్రణాళిక | సాంకేతిక సహాయం కోసం |
| 16. | చిన్న, సన్నకారు రైతుల అభివృద్ధి వ్యవస్థ (1969) | నాలుగో ప్రణాళిక | ఆర్థిక, సాంకేతిక సహాయం అందించేందుకు |
| 17. | కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (CADP) | 1974–75 | నీటిపారుదల అభివృద్ధికి చిన్న బహుళార్థక సాధక ప్రాజెక్టుల నిర్మాణానికి |
| 18. | 20 సూత్రాల కార్యక్రమం | 1975 | పేదరిక నిర్మూలన, జీవన ప్రమాణం మెరుగు |
| 19. | ఎడారి ప్రాంత అభివృద్ధికార్యక్రమం | 1977–78 | ఎడారి విస్తరణ నిర్మూలనకు |
| 20. | పనికి ఆహార పథకం (Food For Work) | 1977–78 | కనీస ఉపాధికి |

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు - వాటి లక్ష్యాలు

| సం. | పథకం పేరు | ప్రారంభించిన సం॥ | వాటి లక్ష్యాలు |
|---|---|---|---|
| 21. | అంత్యోదయ పథకం | 1977–78 | పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు |
| 22. | గ్రామీణ యువత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం (Trysem) | 1979 | స్వయం రక్షణ, ఉపాధిహామీ పథకం |
| 23. | సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం (IRDP) | 1980 | స్వయం రక్షణ, ఉపాధి హామీ పథకం |
| 24. | జాతీయ గ్రామీణ ఉపాధి పథకం | 1980 | ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు |
| 25. | డ్వాక్రా పథకం (Development of women and children in rural Area) | | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం |
| 26. | Rural Landless Employe ment Gurantee Programme (RLEGP) | 1983 | వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం |
| 27. | విద్యావంతుల స్వయం ఉపాధి పథకం (Self-employm ent for Education) | 1983–84 | నిరుద్యోగ విద్యావంతులకు స్వయం ఉపాధి కల్పన |
| 28. | వ్యవసాయ రైతులకు సేవా కేంద్రాలు (Farmers Agricultural Service Centres) | 1983–84 | వ్యవసాయ పనిముట్ల ఆధునికీకరణను ప్రోత్సహించడం |
| 29. | సమగ్ర పంటల బీమా పథకం (Comprehensive Crop Insurance Scheme) | 1985 | వివిధ పంటలకు బీమా వర్తించడం |
| 30. | ఇందిరా ఆవాస్ యోజన | 1985–86 | గృహాల నిర్మాణం |
| 31. | కౌన్సిల్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ అండ్ రూరల్ టెక్నాలజీ (APART) | 1986 | ఆధునికీకరణను పెంచేందుకు పరిశోధనలు చేయడం |
| 32. | పట్టణ స్వయం ఉపాధి పథకం | 1986 | సాంకేతిక సహాయం |
| 33. | వయోజన విద్యా కార్యక్రమం | 1988 | నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య నేర్పడం |
| 34. | ఇంటిగ్రేటేడ్ వేస్ట్‌లాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (IWDP) | 1989–90 | బంజరు భూమిని సాగు భూమిగా మార్చడం |
| 35. | గృహ రుణాల ఖాతా పథకం | 1989 | గృహ నిర్మాణానికి రుణాలు అందించడం |
| 36. | జవహర్ రోజ్‌గార్ యోజన (RLEGPని ఇందులో కలిపారు) | 1989 | గ్రామీణులకు ఉపాధి కార్యక్రమం |
| 37. | నేషనల్ రెన్యువల్ ఫండ్ (NRY) | 1989 | పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పథకం |
| 38. | ఉపాధి బీమా పథకం (EIP) | 1993 | ప్రభుత్వ ఉద్యోగుల రక్షణ |
| 39. | మౌలిక సదుపాయాల పథకం | 1993–94 | సాగుభూమి అభివృద్ధి, కమ్యూనికేషన్, శానిటేషన్ మురికివాడల అభివృద్ధి మొ॥ |
| 40. | జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ | 1993 | గ్రామీణ సర్వతోముఖాభివృద్ధికి |

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు - వాటి లక్ష్యాలు

| సం. | పథకం పేరు | ప్రారంభించిన సంవత్సరం | వాటి లక్ష్యాలు |
|---|---|---|---|
| 41. | మహిళా సమృద్ధి యోజన (MSP) | 1993 | పోస్టాఫీసుల్లో సేవింగ్స్ కోసం |
| 42. | వెట్టి కార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమం | 1994 | ప్రమాదకరమైన పనుల్లో ఉన్న వారికి వేరే ఉపాధి మార్గాలు చూపడం |
| 43. | ఉపాధి హామీ పథకం | 1993–94 | 80:20 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్రాల నిధులతో ఉపాధి హామీ పథకం |
| 44. | ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన | 1993 | స్వయం ఉపాధికి |
| 45. | దేశ సామాజిక సహాయ కార్యక్రమం (National Social Assistance Programme) | 1995 | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి సహాయం చేసేందుకు |
| 46. | నార్త్ ఈస్ట్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (NEDB) | 1995 | ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి |
| 47. | దేశ సామాజికాభివృద్ధి పథకం | 1995 | 100 శాతం కేంద్ర నిధులతో దారిద్ర్యాన్ని పారదోలడం |
| 48. | వృద్ధాప్య పెన్షన్‌లు | 1995 | 65 సం౹౹ దాటిన వారికి రూ.75 పెన్షన్ |
| 49. | కుటుంబ ఉపకార వేతనం | 1995 | పేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారికి ఆర్థిక సాయం అందించడం |
| 50. | నేషనల్ మెటర్నిటీ స్కీమ్ | 1995 | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గర్భిణీలకు రూ. 300 ఆర్థిక సహాయం |
| 51. | గంగా కల్యాణ్ యోజన | 1995 | భూగర్భ జలాలను పంపుల ద్వారా ఉపయోగించేందుకు ఆర్థిక సహాయం |
| 52. | కస్తూర్బా గాంధీ శిక్షా యోజన | 1997–98 | బాలికలకు ప్రత్యేక పాఠశాలల నిర్మాణం |
| 53. | స్వర్ణజయంతి పట్టణ రోజ్‌గార్ యోజన (దీనిలో నెహ్రూ రోజ్‌గార్ యోజన అర్బన్ బేసిక్ సర్వీస్ ఫర్ పూర్ పథకాలను కలిపారు) (SJSRY) | 1997 | 75:25 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో పట్టణ ప్రాంతాల అభివృద్ధి |
| 54. | భాగ్యశ్రీ బాల కల్యాణ పథకం | 1998 | బాలికల సర్వతోముఖాభివృద్ధికి |
| 55. | రాజరాజేశ్వరి మహిళా కల్యాణ యోజన | 1998 | మహిళా సంరక్షణకు బీమా పథకం |
| 56. | స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (IRDP, TRYSEM, DWCRA, SITRA, MWS, GKY) మొదలైన పథకాలను ఇందులో విలీనం చేశారు) | 1999 | గ్రామాల్లో స్వయం ఉపాధి కోసం |
| 57. | సమగ్ర ఆవాస్ యోజన | 1999 | గృహం, పారిశుద్ధ్యం, మంచినీటి మొదలైన సదుపాయాలు కల్పించడం |
| 58. | అన్నపూర్ణ యోజన | 2000 | వృద్ధాప్య ఫించన్‌లకు అర్హులైన వారికి కిలో రూ.2కే గోధుమలు, రూ.3లకు బియ్యం సరఫరా |
| 59. | జనశ్రీ బీమా యోజన | 2000 | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి (18–60 సంవత్సరాలు) బీమా పథకం |
| 60. | ప్రధానమంత్రి గ్రామోదయ యోజన | 2000 | గ్రామాల్లో మంచినీరు, విద్య, వైద్యం, విద్యుత్ మొ౹౹ సౌకర్యాల కోసం రాష్ట్రాలకు UTలకు కేంద్ర సహాయం |

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు - వాటి లక్ష్యాలు

| సం. | పథకం పేరు | ప్రారంభ సంవత్సరం | వాటి లక్ష్యాలు |
|---|---|---|---|
| 61. | ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన | 2000 | ప్రతి గ్రామాన్ని కలుపుతూ రోడ్ల నిర్మాణం |
| 62. | అంత్యోదయ అన్నయోజన | 2001 | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి కిలోబియ్యం రూ. 3. కిలో గోధుమలు రూ. 2లకు అందించడం |
| 63. | ఆశ్రమ బీమా యోజన | 2001 | ఉద్యోగాలు పోగొట్టుకున్న వారికి తమ చివరి వేతనంలో 30 శాతం వంతున నష్టపరిహారం చెల్లించడం |
| 64. | కృషి శ్రామిక సామాజిక సురక్ష యోజన | 2001 | వ్యవసాయ కార్మికులకు జీవిత బీమా, సహజంగా మరణిస్తే రూ. 20,000, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 50,000 |
| 65. | సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన | 2001 | రోజువారీవేతన ఉపాధిని కల్పిస్తూ, గ్రామీణాభివృద్ధి (ఇందులో జవహర్ గ్రామ సమృద్ధి కోసం పనులను ప్రారంభించారు యోజన, ఉపాధిహామీ పథకాలు కలిపారు) |
| 66. | జయప్రకాశ్ రోజ్‌గార్ హామీ యోజన | – | దేశంలోని కరువు జిల్లాల్లో ఉపాధి పథకం |
| 67. | వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన (VAMBAY) | 2001 | పట్టణ మురికివాడల్లో గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు |
| 68. | స్వజలధార యోజన | 2002 | గ్రామాల్లో మంచినీటి పథకం (90:10 నిష్పత్తిలో) |
| 69. | ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన | 2003 | వెనుకబడిన ప్రాంతాల్లో మెరుగైన వైద్యాలయాల ఏర్పాటు |
| 70. | పురా (Providing Urban Amenities in rural areas) | 2003 | గ్రామాల్లో పట్టణ వసతులను కల్పించడం |
| 71. | ప్రవాసీ బీమా యోజన | 2003 | ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళినవారి రక్షణ, అక్కడ మరణిస్తే కనీసం రూ. 2 లక్షల బీమా చెల్లిస్తారు |
| 72. | జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGP-2005) (ఇందులో SGRY, NFFWP లను విలీనం చేశారు) | 2004 | దేశవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి |
| 73. | ఇండస్ ప్రాజెక్ట్ (అమెరికా సహాయంతో) | 2004 | బాలకార్మిక వ్యవస్థ సమూల నిర్మూలన |
| 74. | ప్రధానమంత్రి భారత్ జోడో పరియోజన | – | 10,000 కి.మీ. జాతీయ రహదారులను అభివృద్ధి పర్చడం, రాష్ట్రాల రాజధానులు ముఖ్యమైన ఆర్థిక, పర్యాటక కేంద్రాలను NHDPకి కలిపే మార్గాలను గుర్తించి అభివృద్ధి చేయడం |
| 75. | భారత్ నిర్మాణ్ | 2005 | గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించడం కోసం సాగునీరు, రోడ్డు, మంచినీటి సరఫరా, విద్యుత్ టెలికమ్యూనికేషన్స్, గృహ నిర్మాణం వంటి ఆరు రంగాల్లో గ్రామాలను అభివృద్ధి చేస్తారు. |
| 76. | జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెనీవల్ మిషన్ (JNNURM) (వాంబేను విలీనం చేశారు) | 2005 | దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన సమగ్రాభివృద్ధి |

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు - వాటి లక్ష్యాలు

| సం. | పథకం పేరు | ప్రారంభ సంవత్సరం | వాటి లక్ష్యాలు |
|---|---|---|---|
| 77. | రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకం | 2005 | గ్రామాల్లో ప్రతీ ఇంటా దీపం వెలిగించడానికి, వచ్చే ఐదు సంవత్సరాల్లో 1.25 లక్షల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని లక్ష్యం |
| 78. | జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం | 2005 | గ్రామీణ పేదలకు, నగరాల్లోని మురికివాడల ప్రజలకు సమగ్ర ఆరోగ్య పథకం, తొలుత 16 రాష్ట్రాల్లో అమలు |
| 79. | ఆమ్ ఆద్మీ బీమా యోజన | 2007 | భూమిలేని నిరుపేదలకు బీమా సౌకర్యం, కుటుంబ పెద్ద పేరిట బీమా, కేంద్ర, రాష్ట్రాలు సగం సగం ఖర్చు భరిస్తాయి |
| 80. | రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన | 2007 | అసంఘటిత రంగ కార్మికులకు ఆరోగ్య బీమా కల్పించేందుకు ఉద్దేశించింది |
| 81. | ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ | 2008 | విద్యార్థుల్లో పరిశోధనాశక్తిని పెంపొందించడానికి ఉద్దేశించింది |
| 82. | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన | 2008 | వ్యవసాయ అభివృద్ధి కోసం |
| 83. | ధనలక్ష్మి పథకం | 2008 | ఆడ పిల్లల కోసం |
| 84. | ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకం | 2008 | దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 65 సంవత్సరాలు దాటిన వారికి రూ. 200 చొప్పున ప్రతినెలా పింఛన్ ఇవ్వడం |
| 85. | ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం | 2008 | ఈ పథకం ద్వారా 37 లక్షల మందికి ఉపాధి కల్పన |
| 86. | యశోద | 2008 | ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు పురుడు పోసేందుకు ఉద్దేశించిన పథకం |
| 87. | జాతీయ మహిళా అక్షరాస్యత కార్యక్రమం | 2009 | వయోజనులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం |
| 88. | ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పింఛన్ పథకం | 2009 | వికలాంగులకు ఉద్దేశించింది |
| 89. | రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ | 2009 | సెకండరీ విద్య నాణ్యతను పెంచడానికి |

- 2011 మార్చి నాటికి ఎంతమంది నిరుద్యోగ యువకులకు రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారు? – ***8.90 లక్షలు***
- రాజీవ్ యువకిరణాల ముఖ్య ఉద్దేశం?– ***ప్రైవేటు సంస్థల్లో అవసరమైన నైపుణ్యాన్ని నిరుద్యోగ యువకులకు కల్పించడం ద్వారా ఉపాధి కల్పన***
- ఫిబ్రవరి 2013 నాటికి రాజీవ్ యువకిరణాలు పథకం ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పించారు?– ***2,74,818***
- 12వ ప్రణాళికలో వ్యవసాయేతర రంగంలో రాష్ట్రంలో కొత్త ఉపాధి అవకాశాలు ఎంత మందికి కల్పించారు? – ***50 మిలియన్లు***
- 12వ ప్రణాళికలో రాష్ట్రంలో తలల లెక్కింపు నిష్పత్తికి సంబంధించిన వినియోగ పేదరికాన్ని ఎంతకు తగ్గించాలని లక్ష్యం? – ***10 శాతం***